# జల్సా సాలానా జర్మనీ విజయవంత నిర్వహణ, నిర్వహకులు, సేవకులలకు అమూల్యమైన ఉపదేశములు, గౌరవ అతిథుల అభిప్రాయములు

హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 08.09.2023 తేదీన - మస్జిద్ బైతుస్సుబూహ్, ఫ్రంక్‌ఫర్ట్, జర్మనీలో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

أَشْهَدُ أَنْ لَّآ إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ۔ أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ ○ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○ اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ○ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ○ إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ ○ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ○ صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ○

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ప్రవచించిరి. అల్లాహ్ తఆలా కృప, దయానుసారము అహ్మదియ్య జమాఅత్ జర్మనీ జల్సా గత వారము విజయవంతంగా జరిగినది. చాలా కాలము తర్వాత విస్తృత స్థాయిలో సాధారణ పరిస్థితుల ప్రకారము జల్సా నిర్వహించుకొనుటకు అల్లాహ్ తఆలా మనందరిని అనుగ్రహించినందుకు మొట్ట మొదటగా మనము అల్లాహ్ తఆలాకు కృతజ్ఞత తెలుపుకోవలెను. నిర్వహకులు, సభలో పాల్గొన్నవారు అల్లాహ్ తఆలాకు కృతజ్ఞత తెలుపుకోవలెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అతిథులకు సేవలందించు అనుగ్రహము లభించినందుకు సేవకులు కూడ అల్లాహ్ తఆలాకు కృతజ్ఞత తెలుపుకోవలెను. ఇంత పెద్ద ఏర్పాట్లలో చాలా చోట్ల లోపములు ఉండెను కావచ్చును. కొందరు అతిథులు సైతం ఇబ్బందులను ఎదుర్కొన్నారు. కాని ధార్మిక ఉద్దేశముతో వచ్చినందుకు వారెలాంటి ఫిర్యాదు చేయలేదు. కొన్ని ఏర్పాట్లు సరిగ్గా లేకుండెనని నాకు తెలిసినది.

సేవకులు చాలా కష్టపడి తమ విధులను నిర్వహించారు. వారి ద్వారా లేదా వారి శాఖలో ఎక్కడైనా లోపము బయటపడిందంటే అది వారి అధికారుల తప్పుడు సూచనల వలన బయటపడింది. అతిథులకు ఇబ్బంది కలిగినందుకు అధికారులే బాధ్యులు. ఇస్తిగ్ఫార్ (క్షమాపణ) యాచించవలెను. ఎర్రటి కాపీ (ఫిర్యాదుల పుస్తకం) లో వ్రాసుకొని భవిష్యత్తులో సరిదిద్దుకొనుటకు ప్రయత్నించవలెను.

లిఫ్ట్ పని చేయలేదు, స్నాన గదుల సంఖ్య చాలా తక్కువగా వుండెను, నీళ్ల ఏర్పాట్లు మంచిగా లేకుండెను, సెక్యూరిటీ సిబ్బంది అనవసరంగా ఆటంకాలు కలిగించెను, అనువాదములో కూడ ఇబ్బంది తలెత్తెను, సరిగ్గా వినబడలేదు. మేము ఖుత్బా వినలేక పోయామని కొందరు అతిథులు ఫిర్యాదు చేశారు. జల్సా జరుగుతున్నప్పుడు కూడ సూచించాను. అఫ్సర్ జల్సా సాలానా, అఫ్సర్ జల్సా గాహ్, ధ్వని విభాగ ఇంచార్జి ఇందుకు బాధ్యులు. జల్సా వినుటకు ప్రజలు ఇక్కడికి వస్తారు. వినిపించుటకు సరైన ఏర్పాట్లు లేనిచో జల్సా ప్రయోజనమేమిటి. ఇతర ఏర్పాట్లలో లోపాలను భరించవచ్చును. కాని జల్సా వినేందుకు చేస్తున్న ఏర్పాట్లలో లోపాలను భరించలేము.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. ప్రజలు గుమికూడడానికి ఇదేదో జాతర

కాదు. వినిపించనందున వెనుక కొన్ని చోట్లలో జాతర పరిస్థితి ఏర్పడెను. జల్సను సరిగ్గా వినని వారి సంఖ్య నా అంచనా మేరకు కనీసం ఏడు, ఎనిమిది వేలు వుండవచ్చును. ప్రజలు బాధ్యులని నిర్వహకులు అంటున్నారు. అనగా 'శిక్షణ లోపించినందున ప్రజలు మాట్లాడుకొంటుండిరి. మిష్నరి ఇంచార్జి, మురబ్బీలు ఇందుకు బాధ్యులు. వారెందుకు సంవత్సరమంతా శిక్షణ అందించరు.' ప్రజలను నిందించకండి. అహ్మదీయునికి సూచించినచో సామాన్యంగా సానుకూల ప్రతిస్పందనే చూపిస్తాడు. ఈసారి పురుషులకంటే స్త్రీలలో మంచి క్రమ శిక్షణ కనిపించెను. పురుషుల శిక్షణ విభాగము ఇందుకు చింతించవలెను.

అభివృద్ధి చెందుతున్న జాతులు తమ లోపాలను గమనించినప్పుడే సఫలమైతాయి. అన్ని సవ్యంగానే ఉన్నాయని చెప్పుకొంటూ ప్రగతి మార్గాలను మూసివేయకండి. ఇందులో సిగ్గు పడాల్సిన విషయమేమి లేదు. తమను తాము సంస్కరించుకొనుటకు విభాగాధిపతులను అల్లాహ్ తఆలా అనుగ్రహించుగాక! ఈ లోపాలున్నను అల్లాహ్ తఆలా మనపై ఉపకారము చేశాడు. అతడు మన లోపాలను కప్పిపుచ్చాడు, సభకు వచ్చిన అతిథులు దాదాపు చాలా మంచిగా ప్రభావితులయ్యారు. అతిథులు అసాధారణ అభిప్రాయములు వెల్లడించారు. ఈ సభ ద్వారా ప్రజలకు ఇస్లాం స్వచ్ఛమైన సందేశము అందించుటకు అల్లాహ్ తఆలా అనుగ్రహించినందుకు జర్మనీ జమాఅత్ కృతజ్ఞతలు తెలుపుకోవలెను.

అతిథుల అభిప్రాయములను వెల్లడిస్తు హుజూరె అన్వర్ ఇట్లనిరి. న్యాయవాది, పి.హెచ్.డి. డాక్టర్ బల్గారియా నుండి ఒక క్రైస్తవ మహిళ వీరోనికా గారిట్లనిరి. ఎంత ఉత్తమ సభ నిర్వహించారనగా ఎవరి ముఖములో భయాందోళన, కలత కనిపించలేదు. ఈ వేడుక నన్ను ఆధ్యాత్మికంగా ఉత్తేజపరిచినది. బల్గారియాకు చెందిన మరో క్రైస్తవ స్త్రీ నతాలియా ఇట్లు అభిప్రాయ పడిరి. ఈ సభ నాకు ఎల్లప్పుడు గుర్తుండును. వేలాది ముస్లిములను ఏక కాలంలో ప్రార్థన చేస్తూ మొదటిసారి చూశాను. ప్రజలందరు చిరునవ్వుతో ప్రవర్తించారు. వర్తమాన ఖలీఫా ఉపన్యాసము ఎంతో ఉత్సాహజనికంగా ఉండెను.

మఖ్దూనియా క్రైస్తవ పాత్రికేయురాలు ఒకరిట్లన్నారు. సభ నిర్వహణ ఎంతో ఉన్నత స్థాయిలో ఉండెను. వివిధ మతస్తులు, కులస్తులు పాల్గొన్న సభలో పాల్గొనుట నా కొరకు చాలా పెద్ద సత్కారము. మఖ్దూనియాకే చెందిన మరో పాత్రికేయుడు ఇట్లన్నారు. విభిన్న అంశముల గురించి వర్తమాన ఖలీఫా ప్రసంగించిన ఉపన్యాసాలు నన్ను చాలా ప్రభావితం చేశాయి. అనేక మంది అహ్మదీ ముస్లిములతో ముచ్చటించే అవకాశము లభించినది. ప్రేమించు అందరిని ద్వేషించకు ఎవ్వరిని అనే ఆచరణాత్మక ఉదాహరణను చూశాను, ఈ నినాదంతోనే ప్రపంచములో శాంతి ఏర్పడగలదు.

స్లవాకియా నుండి ఒక మహిళా ఉపాధ్యాయురాలు మార్టీనా గారిట్లు అభిప్రాయ పడిరి. ఇటువంటి ఆదర్శంతమైన ఆతిథ్యమును ఎప్పుడు చూడలేదు. బైఅత్, నమాజ్ సమయాలలో మనోభావాలను అదుపు చేసుకోలేక పోయాను. స్లవాకియా నుండి మరో అతిథి ఇట్లన్నారు. సభ కంటే ముందు ఇస్లాం గురించి ఎటువంటి అవగాహన లేకుండెను. సభలో పాల్గొన్నందుకు నాకు అల్లాహ్ తఆలా, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం స్థాయి గురించి జ్ఞానము కలిగినది. అహ్మదీయులు ఎంతో ఉత్సాహము, ఆసక్తితో అతిథులకు సేవలందించారు. స్లవాకియా నుండి మరో అతిథి ఇట్లనిరి. అహ్మదీయుల ప్రవర్తనలు, ఆతిథ్యము నన్ను చాలా ప్రభావితం చేసెను. అహ్మదీయులు తమ మతమును ఆచరిస్తారు. అల్బానియా

నుండి ఒక అతిథి ప్రొఫెసర్ డాక్టర్ గారిట్లు తెలిపిరి. సభ చాలా అద్భుతంగా వుండెను. ఖిలాఫత్ మాత్రమే మీ ఐక్యతను కారణమని ఈ సభలో చూశాను.

బోసిన్యా నుండి చరిత్ర ప్రొఫెసర్ హారిస్ గారిట్లన్నారు. సభలో ప్రతి విషయము ప్రణాళికబద్దంగా వుండెను. చాలా మంచి ఏర్పాట్లుండెను. వర్తమాన ఖలీఫా మొదటి ఉపన్యాసముతోనే నా సందేహాలు మాయమైనవి. వారితో జరిగిన భేటి మానసికంగా నాపై ప్రతికూల ప్రభావము వేసెను. నాకెంతో మనశ్శాంతి లభించినది. బోసిన్యా నుండి రెడ్ క్రాస్ కార్యదర్శి ఇంద్రా హైదర్ గారిట్లనిరి. వర్తమాన ఖలీఫాతో భేటి చాలా ఆనందకరంగా సాగెను. ప్రపంచవ్యాప్త అహ్మదీయులను ఖిలాఫత్ ఒకే హారంలో పొదిగెను. ముస్లిం అయినందుకు నాకు గర్వంగా అనిపించెను.

జార్జియా నుండి ఒక మహిళ ఇట్లనిరి. మొదటిసారి సభను తిలకించే అవకాశము లభించెను. చిన్నా పెద్దా అందరు ఎంతో శ్రమటోడ్చి పని చేస్తుండిరి. ప్రపంచ బైఅత్‌ను చూసి మనోభావాలను అదుపు చేసుకొనుట కష్టతరమయ్యెను. జమాఅత్ ఖలీఫా కలముతో చేయవలసిన జిహాద్ భావనను మాకు తెలిపిరి. దానిని వంద శాతం దృవీకరిస్తున్నాను. భవిష్యత్తులో ఇస్లాం గురించి ప్రపంచము ఆలోచిస్తుందని, దాని ద్వారానే దేవుణ్ణి గుర్తిస్తుందని నాకు గట్టి నమ్మకముంది.

జార్జియా నుండి ఒక సున్నీ విద్యావేత్త ఇట్లనిరి. క్రైస్తవమును విడిచి ఇస్లాంను స్వీకరించాను, మదీనా మునవ్వరహ్‌లో నివసించాను, అహ్మదీయులు మమ్ములను అవిశ్వాసులంటారని, వారి విశ్వాసము భిన్నంగా వుందని నేను విని వుంటిని. సభలో జమాఅత్‌ను దగ్గరగా చూశాను. ఖలీఫా ఉపన్యాసాలను శ్రద్ధతో విన్నాను. మిమ్ములను అవిశ్వాసులనుట పొరపాటే. సభ మూడు రోజులలో నా ప్రశ్నలన్నిటికి సమాధానములు లభించాయి.

కొసోవో నుండి వచ్చిన ఎడుకేషన్ డైరెక్టర్ గారిట్లనిరి. సభ రోజులలో ప్రసంగాలను విన్నాను, అవి నా మెదడులో గుర్తుండిపోతాయి. అతిథి మర్యాదల అనుభవము మా మనసులలో ఎల్లప్పుడు గుర్తుండి పోవును. కొసోవో మేయర్ ఇట్లనిరి. ఈ అసాధారణ సభలో ఐక్యత, సోదరభావ దృశ్యములు నా మెదడులో లోతైన ప్రభావము మిగిల్చాయి. వర్తమాన ఖలీఫా ప్రసంగము చాలా ప్రభావశీలంగా వుండెను. అతిథి మర్యాదలు ఆశ్చర్యకరంగా వుండెను.

కెమరూన్ నుండి ఒక చీఫ్ ఇమామ్ గారిట్లనిరి. మొదటి సారి ఇంత పెద్ద కార్యక్రమములో పాల్గొన్నాను. విభిన్న రంగుల ప్రజలు ఒక కుటుంబము వలె కలిసిన విషయము ఆశ్చర్యకరము. ఇమామ్ జమాఅత్ ఉపన్యాసములు వివేకము, ఇస్లామీయ బోధనలకు అద్దం పట్టెను.

లుథ్వానియా నుండి ఒక మహిళ ఉచితంగా 'ఇస్లాం తత్వ జ్ఞానము' పుస్తకమును లుథ్వానియన్ భాషలో అనువదించారు. వారిట్లనిరి. జమాఅత్‌ను పరిశీలించుటకు వార్షిక సభ నాకు అద్భుత అవకాశము కల్పించెను. అహ్మదియ్య జమాఅత్ తమ నినాదమును ఆచరణాత్మకంగా పాటిస్తుంది.

జర్మనీలో నివాసముంటున్న తుర్కి మహిళా ఉపాధ్యాయురాలు యాస్మీన్ గారిట్లు అభిప్రాయపడిరి. వర్తమాన ఖలీఫా ప్రసంగము నా ప్రశ్నలకు సమాధానంగా వుండెను. సభ వాతావరణం నాకు చాలా నచ్చెను. ఇంత పెద్ద సంఖ్యలో ప్రజలు సమావేశమగుట, ఆప్యాయత హారములో ఒదగి వుండుట ఒక

అసాధారణమైన, ఆశ్చర్యకరమైన విషయము. సర్బియా నుండి ఒక పాత్రికేయుడు ఇట్లనిరి. సభలో మీ ఉత్తమ ఏర్పాట్లు ఆశ్చర్య పరిచాయి. నిర్వహకులలో లేదా 40 వేల మందిలో ఎలాంటి చెడు కనిపించలేదు. సర్బియా నుండి మరో మహిళా పాత్రికేయురాలు ఇట్లనిరి. నా మనసులో నిర్వహకులు, సభికుల పట్ల అనురాగ భావాలు గలవు. స్త్రీలనుద్దేశించి చేసిన ఖలీఫా ప్రసంగము నన్ను చాలా ప్రభావితము చేసెను.

ఒక జర్మన్ క్రైస్తవ కేథొలిక్ టీ.వీ. ప్రతినిధి ఇట్లనిరి. ఖలీఫా ఉపన్యాసము చాలా ప్రభావవంతంగా వుండెను. ఉపన్యాసము ఎలా వుండెననగా కేవలం వినడంతో సరిపోదు, గమనించవలెను. సభలో గౌరవసూచికగా చున్నీ కప్పుకొని కూర్చున్న ఒక జర్మన్ మహిళ ఇట్లు అభిప్రాయ పడిరి. ఉపన్యాసము కొనసాగుతున్నప్పుడు నా మనసుపై ఎంత ప్రభావము చూపెననగా నా కండ్లు తడిచినవి. ఖలీఫా మాటలు మనసుకు హత్తుకుపోయాయి.

జర్మనీ సభ మీడియా కవరేజ్ చాలా మంచిగా వుండెను. నాలుగు టీ.వీ. చానళ్ల ద్వారా 41 మిలియన్, 11 పత్రికల ద్వారా 50 మిలియన్, ఐదు రేడియో స్టేషన్ల ద్వారా 14 మిలియన్, ఆన్‌లైన్ ద్వారా రెండు మిలియన్ ప్రజలకు సందేశమందెను. వారి అభిప్రాయము మేరకు ఇలా 108 మిలియన్ ప్రజల వరకు సభ వార్తలందాయి. దీని ఉత్తమ ఫలితములను అల్లాహ్ తఆలా ప్రసాదించుగాక!

ప్రజల కొన్ని అభిప్రాయాలను ప్రస్తావించాను. అల్లాహ్ తఆలా కరుణించి మన తప్పిదాలను కప్పిపుచ్చుతాడు. ఇది అతని ఉపకారము. వివిధ మస్జిదుల ప్రారంభోత్సవములో కూడ ప్రజలు సానుకూల అభిప్రాయమును వెల్లడిస్తు ఇస్లాం గురించి మా అభిప్రాయము మారినదని వ్యక్తపరిచారు. మన అహ్మదీయులు ఇస్లాం అందమైన బోధనను మాకింతకు ముందు చెప్పలేదని ఫిర్యాదు కూడ చేశారు. కావున ప్రతి అహ్మదీ ఆత్మ వంచనకు లోను కాకుండా ఇస్లాం, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సందేశం అందించవలెను. పంఫ్లెట్స్ మాత్రమే పంచి పెట్టుటతో లక్ష్యము నెరవేరదు. ప్రజలలో ధార్మిక విషయములను వినుటకు ఇప్పుడు ఆసక్తి వున్నది.

ప్రతి చోట మనము పరిశీలించుకోవలెను. లోపాలను గుర్తించవలెను. ఇంకా చాలా మెరుగు పడాల్సిన అవసరమున్నది. ఉత్తమోత్తమమును అన్వేషిస్తుండవలెను. దుఆ చేసి, అల్లాహ్ తఆలాతో సహాయమును యాచిస్తు పని ప్రారంభించవలెను. నిర్వహకులు, సభికులు ఎల్లప్పుడు సభ లక్ష్యమును నెరవేర్చుటకు శక్తిమేరకు ప్రయత్నించవలెను. అల్లాహ్ తఆలా మనందరిని కరుణించుగాక! భవిష్యత్తులో ఉత్తమ రీతిలో సభ ఉద్దేశమును పూర్తి చేయుటకు అల్లాహ్ తఆలా మనందరిని అనుగ్రహించుగాక!

اَلْحَمْدُ لِلّٰهِ نَحْمَدُهٗ وَنَسْتَعِيْنُهٗ وَنَسْتَغْفِرُهٗ وَنُؤْمِنُ بِهٖ وَنَتَوَكَّلُ عَلَيْهِ۔ وَنَعُوْذُ بِاللّٰهِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ اَعْمَالِنَا۔ مَنْ يَّهْدِهِ اللّٰهُ فَلَا مُضِلَّ لَهٗ وَمَنْ يُّضْلِلْهُ فَلَا هَادِيَ لَهٗ۔ وَنَشْهَدُ اَنْ لَّآ اِلٰهَ اِلَّا اللّٰهُ وَنَشْهَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ۔ عِبَادَ اللّٰهِ رَحِمَكُمُ اللّٰهُ! اِنَّ اللّٰهَ يَاْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِيْتَآءِ ذِي الْقُرْبٰى وَيَنْهٰى عَنِ الْفَحْشَآءِ وَالْمُنْكَرِ وَالْبَغْيِ۔ يَعِظُكُمْ لَعَلَّكُمْ تَذَكَّرُوْنَ۔ اُذْكُرُوا اللّٰهَ يَذْكُرْكُمْ وَادْعُوْهُ يَسْتَجِبْ لَكُمْ وَلَذِكْرُ اللّٰهِ اَكْبَرُ۔

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Telugu Desk)*